రాధాస్వామి దయాల్ కీ దయా రాధాస్వామి సహాయ్

# తెలుగు ప్రేమ ప్రచారక్

**TELUGU PREM PRACHARAK**

(WEEKLY)

Regd. No. AP/KD.14/2019-21
Dt.04-01-19 supdt.of P.O.KKD
ISSN 0974 - 8288

WPP RNI. No. 3190/57
Regd. No. AP/VM-03/WPP/2019-21
Licence To Post without Prepayment
at Kakinada Head Post Office

సరన్ తేరీ హమ్ ఆయే ప్రభూ జీ, లాజ హమారీ తుమ్‌కో ।
రాజనీతి సద్-భక్తి-రీతి, దోయీ సిఖాఓ హమ్‌కో ॥

**సంవత్సర చందా రూ. 52-00**

రాధాస్వామి సంవత్ **203**

సంపుటి - 88 | **20-10-2020 మంగళవారం** | సంచిక - 12

## ఇ (అనగా ఆన్-లైన్) డి.ఇ.ఐ.డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. విద్యావిధానము వెబ్‌సైటును "టి.ఇ.ఎ.ఎస్.ఇ. చేతనత" అను నూతన నామకరణముతో విస్తరింపచేయుటకు దయామయ మార్గనిర్దేశము.

దయామయులైన హుజూరువారు ఎ.సి.ఇ. (అడ్వైజరీ కమిటీ ఆన్ ఎడ్యుకేషన్-డి.ఇ.ఐ. కి ఏకాభిప్రాయము చేకూర్చుటకు సలహాదారుగ వ్యవహరించు ఒక నాన్ స్టాట్యుటరీ బాడీ) యొక్క ఛైయిర్‌మన్ హోదాలో **13-08-2020** న కేంద్ర సత్సంగహాలులో ఉదయ సత్సంగానంతరము క్రింది మార్గనిర్దేశము నీయననుగ్రహించిరి :

ఇచ్చి పుచ్చుకొనెడి అధ్యయన ప్రక్రియలో అందరు భాగస్వాముల నడుమ పరిణామదిశలో కళ, విజ్ఞానశాస్త్రము మరియు ఇంజనీరింగ్ యొక్క చేతనత (Towards Evolutionary Art, Science and Engineering of Consciousness) "టి.ఇ.ఎ.ఎస్.ఇ. చేతనత" అను ఏక్రోనిమ్‌ను ఆమోదించవచ్చును. డి.ఇ.ఐ. (డీమ్డ్ విశ్వవిద్యాలయము) మరియు దాని స్పాన్సరింగ్ బాడీయైన రాధాస్వామి సత్సంగ సభ, దయాల్బాగ్, ఆగ్రా-282005, ఉత్తరప్రదేశ్, ఇండియా తగునని భావించినపుడు పైన చెప్పిన వెబ్‌సైటు యొక్క విషయములను ఎప్పటికప్పుడు యాథాతథముగ నవీకరణచేయదలచితిమి.

డి.ఇ.ఐ. డైరక్టరు (గవర్నింగ్ బాడీ ఛైయిర్‌మన్‌గా) మరియు అధ్యక్షుడు డి.ఇ.ఐ. జనరల్ బాడీ (ఎమ్.ఓ.ఎ. మరియు డి.ఇ.ఐ. నియమములలో పొందుపరచినట్లు) రాధాస్వామి సత్సంగ సభ, దయాల్బాగ్, ఆగ్రా-282005, ఉత్తరప్రదేశ్, ఇండియా, అధ్యక్షునిగను (కార్యదర్శి ద్వారా) మన వెబ్‌సైటును ప్రకృతితో సరితూగునట్లు సవరించుటలో సాధక బాధకములను (atomicity and automaticity) వివరించవలసినదిగా కోరుచున్నాను. ధన్యవాధములు.


కార్యదర్శి ద్వారా, రాధాస్వామి సత్సంగసభ, దయాల్బాగ్ యొక్క అధ్యక్షులు ఈ విషయముపై తన అభిప్రాయములను తెలుపవలసినదిగ కోరుచున్నాను. కార్యాచరణ మార్గదర్శకములనేర్పరచెడి నాన్ స్టాట్యుటరీ బాడీ అయిన ఎ.సి.ఇ. అను పేరుగల విద్యా విషయిక సలహా సంఘము తరపున వచ్చిన ప్రతిపాదన అవసరమగునపుడు సవరించుటకు పరిగణించవచ్చును.

రాధాస్వామి సత్సంగసభ మరియు సభ అధ్యక్షుల తరపున, రాధాస్వామి సత్సంగ సభ కార్యదర్శి, అప్పుడు దయామయ ఆదేశమును క్రింది విధముగ ధృవపరచెను:- రాధాస్వామి. ఇప్పుడే దయామయులైన హుజూరు వారు ఆదేశించినట్లు నూతనముగ విస్తరణ జరిగిన టి.ఇ.ఎ.ఎస్.ఇ. (TEASE) చేతనతను, రాధాస్వామి సత్సంగ సభ మరియు సభ అధ్యక్షుల తరపున, కార్యదర్శినైన, గురుప్యారా సత్సంగి అను నేను వారి ఆదేశములను పూర్తిగ ధృవపరచుచున్నాను. దయామయులైన హుజూరు వారు తగునని భావించి ప్రకృతితో అనుసరణ చేయుటకు అనుకూలమని సెలవిచ్చినపుడు మేము దానిని సవరించుచుందుము. - రాధాస్వామి.

**ఆ తరువాత దయామయులైన హుజూరు వారు ఇంకనూ ఇట్లు వ్యాఖ్యానించననుగ్రహించిరి:-**

ప్రపంచవ్యాప్తముగ పలుచోట్ల ఏర్పాటు చేయుటకు భారత కేంద్రప్రభుత్వముచే ఆమోదించబడిన చేతనత వెబ్‌సైటు నుండి మరియొక లాంఛన ప్రతిస్పందన మనకు అందినది. కనుక ప్రతివాది యొక్క అభిప్రాయమును మనము ప్రోత్సహించెదము. మన నిరంతర అధ్యయన ప్రక్రియకు ఏవిధమైన ప్రతిస్పందనను ఆశించక విమర్శలతో సహా ఏ సూచనలనైనను మనము స్వాగతించెదము. ఇది ఇప్పటికే విద్యా విషయిక సలహా సంఘము యొక్క ఛైయిర్‌మన్‌చే ప్రస్తావించబడినది. తదనుగుణముగ, రాధాస్వామి సత్సంగ సభ, దయాల్బాగ్ (మతపరమైన మరియు ధార్మిక సంస్థ, దయాల్బాగ్ అని నమోదు చేయబడిన) డివినిటీ స్టడీ ఫోరం యొక్క సభ్యుడైన

డా.ఎన్. అపూర్వ రతన్‌మూర్తి నుండి స్వీకరించబడిన వ్యాఖ్యానము కూడ చేర్చబడినది. అంతేకాక ప్రొ. హుజూర్ సరన్ మరియు ప్రొ. ప్రేమ్ కుమార్ కాల్రా, కంప్యూటరు సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగము, ఐ.ఐ.టి. ఢిల్లీ యొక్క ఐ.ఐ.టి. ఢిల్లీ వజ్రోత్సవ వేడుకలపై ఒక నివేదిక కలదు. ధన్యవాదములు.




(డి.బి.హెచ్. వీక్ 36 తేది: 08-09-2020 )

## పరమపూజ్య దయామయులైన హుజూరు వారు ఎమ్.ఐ.టి. కోవిడ్-19 ఛాలెంజ్ హకథాన్‌పై సాధించిన ఘన విజయమునకు డి.ఇ.ఐ.టీమ్ పై కురిపించిన అమృతమయ ఆశీర్వచనములు. (సెప్టెంబరు 1, 2020 సాయంకాలము పొలముపనిలో)

మెసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎమ్.ఐ.టి (M.I.T) కోవిడ్-19 ఛాలెంజెస్- హకాథాన్ ఏర్పాటు చేసినది. భారతదేశము ఇండియాలో కోవిడ్-19 విలయం చుట్టూనున్న వివిధ ఒత్తిడులను నిర్దేశించుటకు, ఆగష్టు 28-30 తేదీలలో నూతన పరిష్కారములను విశదపరచు ప్రవాహమును మళ్ళించినది.

48 గంటలు ఆన్‌లైన్‌లో జరిగిన ఈ సంఘటన దయాల్బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ (డి.ఇ.ఐ.) (డీమ్డ్ యూనివర్శిటీతో సహా) 30 దేశములనుండి అత్యధికముగ సుమారు 1400 మంది పాల్గొనినారు, 300 మంది మెంటార్లను ఆకర్షించినది. పాల్గొనిన డి.ఇ.ఐ. టీమ్‌లనుండి, ఈ క్రింది రెండు టీమ్‌లు వారి ట్రాక్స్‌లో (Tracks) విజేతలుగ నిర్ణయించబడినవి.

(డి.బి.హెచ్. వీక్ 39 తేది: 29-09-2020 )

**దయాల్బాగ్ రాధాస్వామి మతము ఒక శతాబ్దము పూర్వము నుండి, విద్యాక్షేత్రములో బోధించుచు, ఆచరించుచున్న ప్రిన్సిపల్ ఆఫ్ ఎబ్‌స్ట్రాక్షన్ ఆఫ్ మేథమేటికల్ థియరీ (టోపోలాజికల్ గ్రాఫ్ థియరీ)ని ఇప్పుడు నవీన శాస్త్రవేత్తలు స్వాగతించుచున్నారు.**

**పరమ దయామయులైన హుజూర్ ప్రొ. ప్రేమ్ సరన్ సత్సంగి సాహబ్‌వారు సెలవిచ్చిన తేజోమయభాషణము. (2020, సెప్టెంబరు 13వ తేదీన ఉదయము పొలముపని జరుగుచుండగా)**

రాధాస్వామి

హిందూ-ఆర్య-రాధాస్వామి మతము చేతనతను ఒక సజీవ ఉదాహరణగా విశ్వసించుటయే గాక, "ఫోటాన్"లు మరియు "ఫోనాన్"ల మధ్యన ఇచ్ఛానుసారము, "ఏకత్వములో ద్వంద్వత్వము" అని రాధాస్వామి మతములో మనము భావించెడి, నవీన సైంటిఫిక్ ఎబ్‌స్ట్రాక్షన్ ఆఫ్ మాథమేటిక్స్ ఆఫ్ సైన్స్ ఆఫ్ కాన్షస్‌నెస్‌కి కూడ, అత్యంత హామీగ నన్ను సంగ్రహముగ పరిచయము చేయనిండు. "ఫోటాన్"లు కాంతిని విరజిమ్మెడి అత్యంత వేగవంతమైన పరమాణువులని చాలమందికి తెలిసియేఉండును. కాని నిన్న, మొన్నటిలో లేక నేడు కూడ అధిక సంఖ్యలో అగుపడుచున్న నూతన ప్రచురణలు, ఫోనాన్‌లనునవి "శబ్ద తరంగము" లనియు, "కాంతి తరంగములు" కావనియు ప్రకటించుచున్నవి. కాంతి అత్యధిక వేగముతో అనగా ఒక సెకను సమయములో 1,84,500 మైళ్ళ వరకు ప్రయాణించుననువిషయము మనకందరకు అనుభవము కలదు. బహిర్గతమగు కాంతిపుంజములు మరియు ఉన్నత సంస్కరణతో కూడిన ధ్వని తరంగములు, అనగా ఫోటాన్‌లుగ గుర్తించబడిన కాంతి వాహకములు మరియు ఫోనాన్‌లుగ గుర్తించబడిన ధ్వని వాహకములు, రెండును పైన తెలుపబడిన వేగమును పొందును. కనుక ఇది ప్రపంచములో ప్రతిదినము చూచుచున్న ధ్వని యొక్క వేగము మాత్రముకాదు. ఇది ఎబ్‌స్ట్రాక్షన్ ఆఫ్ మాథమేటిక్స్ ఆఫ్ టోపోలాజికల్ గ్రాఫ్ థియరీ ద్వారా సాధించిన (పట్టుకొనిన) వేగము. జీవించియున్న మానవుల తల లేక మెదడు నందలి ఛిద్రములలో గల, అతి సూక్ష్మ ధ్వని మరియు కాంతి పరమాణు రేణువులను, ఏకముచేయుటలో ప్రాధాన్యము వహించుచు, విశ్వమునందు ఊగిసలాడుచుండును. హిందూ-ఆర్య వేదాంతములోని ఒక ఉప విభాగమైన రాధాస్వామి మతము యొక్క ఉపదేశ సాధనలు దయాల్బాగ్ జీవన విధానమును బోధించి ఆచరింపచేయును. మనమిచ్చట వ్యవసాయక్షేత్రములో చేయుచున్నదంతయు మన పొరుగుననున్న సమాజమునకే కాక, విశ్వములోగల జీవరాసులన్నింటికి చేయుచున్న స్వార్థరహిత సేవకు ఒక మచ్చుతునక. ఫోనాన్‌లకు, కాంతి యొక్క పరమాణురేణువులైన ఫోటాన్‌ల యొక్క వేగమునకు సమానవేగమును ఆపాదించుట వలన హిందూ-ఆర్య రాధాస్వామి వేదాంతము (తత్త్వము) ఇచ్చెడి వివరణకు ఇది బలమును చేకూర్చుచున్నది. ఎ.సి.ఇ. అనగా ఒక నాన్-స్టాట్యుటరీ బాడీయైన విద్యా విషయిక సలహాసంఘము, సలహాదారుగ (Think-Tank) వ్యవహరించును. ప్రస్తుతము శాస్త్రవేత్తలు వారి అధునాతన ప్రయోగశాలలలో అధికముగ కనిపెట్టుచున్న దానిని మనము బోధించి, ఆచరించుచున్నాము. సజీవులైన మనము, మానవుని తలలోగల మెదడునందు మనము దానిని అభ్యసించెదము. నవీన శాస్త్రవేత్తలు "ద్వంద్వత్వముతో ఇచ్ఛాపూర్వకముగ పరమపితతో ఐక్యమగుట" (Unity with the Supremebeing with duality at will) అను భావనతో ఏకీభవించుచున్నారనువిషయము గమనించుటకు చాలా ఆనందముగ ఉన్నది. రెండు సంవత్సరముల క్రితము జరిగిన దయాల్బాగ్ విద్యాసంస్థల (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) 40వ వార్షికోత్సవములో (ప్రస్తుతము 42 సంవత్సరములైనవి) దీనిని మనము ప్రస్తావించితిమి. కాని విద్యాక్షేత్రములో 1915లో దయాల్బాగ్ కాలనీ మరియు దాని సహవిద్యామాధ్యమిక పాఠశాల స్థాపించినప్పటినుండి మనము దీనిని బోధించుచు, ఆచరించుచున్నాము. ఇప్పుడు బహుముఖ త్వముగల నవీన శాస్త్రవేత్తలు టోపోలాజికల్ గ్రాఫ్ థియరీ అను ఎబ్‌స్ట్రాక్షన్ మాథమేటికల్ థియరీని విన్నవించుచున్నారు. ధన్యవాదములు.

**(డి.బి.హెచ్. వీక్ 40 తేది: 06-10-2020)**

# పరమ దయామయులైన హుజూరువారి దివ్య ప్రకటన
## 15-09-2020 ఉదయము సత్సంగములో

**15-09-2020**, ఉదయము సత్సంగములో సారబచన్ (పద్యభాగము) నుండి పురుష పాఠీలచే (వ.8, శ.1, పుట 171, 26 నుండి 30 పాదములు) శబ్దము పఠించబడినది.

| | | |
|---|---|---|
| గురుముఖ కీ గతి సబ్‌సే భారీ । | గురుముఖ కోటిన జీవ ఉబారీ | ॥ 26 ॥ |
| కహాఀ లగ మహిమా గురుముఖ గాఊఀ । | కోఈ న జానే కిస సమఝాఊఀ | ॥ 27 ॥ |
| జగ మేఀ పడా కాల్ కా ఘేరా । | జీవ కరేఀ చౌరాసీ ఫేరా | ॥ 28 ॥ |
| జో చౌరాసీ ఛూటన చావేఀ । | తో గురుముఖ సేవా చిత లావేఀ | ॥ 29 ॥ |
| ఔర కామ్ సబ్ దేహిఀ బహాఈ । | శబ్ద గురూ కీ కరేఀ కమాఈ | ॥ 30 ॥ |

ఉదయము సత్సంగానంతరము పరమ దయామయులైన హుజూరు వారు క్రింది దివ్య ప్రకటన చేయననుగ్రహించిరి:

సారబచన్ (పద్యభాగము)లో వర్ణించబడిన గురుముఖుని యొక్క కీర్తి నిజమునకు పరమపురుష పూరనధనీ హుజూర్ స్వామీజీ మహరాజ్ వారి, తదుపరి వారి వారసులగు వక్త సంత్ సద్గురువుల కీర్తి యొక్క వర్ణనయైయున్నది.

హుజూర్ రాధాస్వామి దయాళురు సర్వత్ర వ్యాపించియున్నారు. ప్రస్తుతకాల సంత్ సద్గురువు (వక్త సంత్ సద్గురువు) హుజూర్ రాధాస్వామి దయాళుని నుండి వెలువడిన ఒక కిరణము : వక్త సంత్ సద్గురువు మాత్రమే హుజూర్ రాధాస్వామి దయాళుని గురుముఖులైయున్నారు. సారబచన్‌లో వక్త సంత్ సద్గురువుల కీర్తియే వర్ణించబడియున్నది.

కనుక ఇచట "గురుముఖుడు" అనుపదమునకు వక్త సంత్ సద్గురువు (ప్రస్తుత సంత్ సద్గురువు) యొక్క ఒక ప్రత్యేక భక్తుడు / అనుచరుడు అను అర్థమునాపాదించి భావించుట పూర్తిగ అసంబద్ధము. **(డి.బి.హెచ్. వీక్ 40 తేది: 06-10-2020)**

## దయాల్బాగ్ వార్తలు
### (5 నుండి 11 ఆగష్టు, 2020)

2020, ఆగష్టు 6వ తేదీన పరమగురు హుజూర్ సాహబ్జీ మహరాజ్ వారి పవిత్ర జన్మదిన సందర్భముగ సత్సంగహాలు, దాని పరిసరప్రాంతములు విద్యుద్దీపములతో వెలుగొందించబడినవి. ఉదయ సత్సంగములో పురుషపాఠీలచే దివ్యేచ్ఛకు ఒక శబ్దము పఠించబడినది:

బంధూ నే బాలక జాయా । జిన సకల జీవ భరమాయా ॥ (సారబచన్, వ.23, శ.1)

ఈ వారములో సాధారణ పార్టీకి చెందిన సోదర, సోదరీమణులు ఉదయ, సాయంకాలములు రెండు షిఫ్టులలోను పొలముపని సేవలో పాల్గొనిరి. ప్రకటించిన కార్యక్రమము ప్రకారము పంజాబీఫారం, పంటకాలువ, సికందర్‌పూర్, నాల్గవనంబరు బావి, టేనరీ వద్ద గల పొలములలోను, స్వేత్ నగర్ మరియు సత్సంగ హాలు వద్దను సేవ చేసిరి. నోవల్ కరోనావైరస్ (కోవిడ్-19) వలన ఆదేశించబడిన జాగ్రత్తలన్నియు పొలము పని సమయములో పాటించబడినవి. సూపర్‌మెన్ స్కీములో నమోదైన పిల్లలు వారి తల్లిదండ్రులలో ఒకరితో/సంరక్షకునితో/ కార్యనిర్వాహకునితో క్రమము తప్పక పొలము పనికి హాజరైరి. దయాల్బాగ్ గోశాల నుండి నిర్మలము, బలవర్థకమైన వేడిపాలు "అమృత్ పేయ" నామమాత్రపు ధరకుగాని, ఏరూపములోనైననూ (అనగా పొలములో సేవ చేయుటకుగాని) ఈయబడినవి.

రోజువారీ పి.టి. మరియు దయాల్బాగ్ సోదరసోదరీమణుల ఆత్మరక్షణ మరియు ఆరోగ్య సంరక్షణ పి.టి.లు ప్రతిరోజు ఉదయ సత్సంగమునకు పూర్వము పి.టి. ఆవరణలో జరుపబడినవి. సూపర్‌మెన్ స్కీము ఫేజ్-II పిల్లల ఆరోగ్య సంరక్షణ పి.టి. వారి తల్లులు/ ఉపాధ్యాయినులు మరియు ఫేజ్-I పిల్లల మార్చిపాస్ట్ వారి తల్లిదండ్రులలో ఒకరితో/ సంరక్షకునితో / కార్యనిర్వాహకునితో పొలము పని జరుగుచుండగ నిర్వహించబడినవి. 2020, ఆగష్టు 9న ఉదయము సత్సంగములో ఆదివారమునాడు విద్యార్థుల సత్సంగము జరిగినది. ఉదయము సత్సంగములో విద్యార్థులచే రెండు శబ్దములు, సత్సంగానంతరము మరి రెండు శబ్దములు పఠించబడినవి. సూపర్‌మెన్ స్కీములోని పిల్లలు వారి తల్లిదండ్రులలో ఒకరితో/ సంరక్షకునితో/ కార్యనిర్వాహకునితో దీనికి హాజరైరి. ప్రతిదినము ఉదయ, సాయంకాల సత్సంగములు, ఆదివారము ఇ-సత్సంగము, విద్యార్థుల సత్సంగము, గ్లోబల్ మార్చిపాస్ట్, ఆత్మరక్షణ/ ఆరోగ్యసంరక్షణ పి.టి. మొదలగునవన్నియు "సూపర్‌వైజ్డ్" వర్చువల్ రియాలిటీ పద్ధతిలో దయాల్బాగ్, ఆగ్రా-282005, (ఉత్తరప్రదేశ్), వెలుపల నున్నవారందరకు ప్రసారము చేయబడినవి.

ది. 11-08-2020 న గరిష్ఠ ఉష్ణోగ్రత 36.6$^0$ సెం॥గాను, కనిష్ఠ ఉష్ణోగ్రత 27.7$^0$ సెం॥గాను నమోదైనది.

**(డి.బి.హెచ్. వీక్ 36 తేది: 08-09-2020 )**

Proprietor Dayalbagh Press & Publications Pvt. Ltd., Published by Sri L.V.S.L. Narasimham at 24-5-4, Raja Rama Mohan Roy Road, Kakinada - 533 004 and printed by Sri L.V.S.L. Narasimham at Mohan Offset Printers, Kakinada, Editor : Sri L.V.S.L. Narasimham Mob.: 9490188815